# నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




నారాయణఖేడ్ పట్టణం

# నర్సాపూర్‌లో మరోసారి గులాబీజెండా ఎగరాలి




నర్సాపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీజెండా ఎగరాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఎన్నికల శంఖారావాన్ని పూరించారు.

- సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- కార్యకర్తలకు అండగా ఉంటాం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని మెదక్ ఎంపీ చేసే బాధ్యత నాది
- రైతుబంధు నిలిపేయాలని ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- నర్సాపూర్ ఎన్నికల శంఖారావం సభలో ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు


మధ్య పేజీల్లో..





నర్సాపూర్ సభలో ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్ రావు

# నిధుల వరదతో వెనుకబాటు పరారు


-లోపలి పేజీల్లో..


- రూ.2948 కోట్లతో నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి
- సింహభాగం నిధులు సాగునీటి కల్పనకు కేటాయింపు
- మారిన రూపురేఖలు.. దశాదిశ చూపిన సీఎం కేసీఆర్
- నేడు నారాయణఖేడ్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- సభకు ఏర్పాట్లు పూర్తి..
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఒకప్పుడు నారాయణఖేడ్ అంటే వెనుకబాటు, వలసలు. ఇక్కడికి బదిలీ అంటేనే పనిష్మెంట్.. వివక్షగా భావించేవారు. కానీ. గడిచిన తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి వాటన్నింటినీ తుడిచి పెట్టింది. సమైక్య రాష్ట్రంలో నారాయణఖేడ్ నియోజకవర్గంపై వెనుక బాటు ముద్ర వేయడం ఒకటైతే, శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఈ నియోజకవర్గంలోని కంగ్టి, మనూరు మండలాలకు బదిలీ చేసి ఈ ప్రాంతాన్ని పనిష్మెంట్ జోన్‌గా మార్చి ఇక్కడ అభివృద్ధికి అడ్డుకట్ట వేశారన్నది నిజం. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ఇక్కడి పరిస్థితులు పూర్తిగా మారాయి. నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో రూ.2948 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో సింహభాగం సాగునీటి కల్పనకు, అటు తర్వాత తాగునీరు, రవాణా సదుపాయాల కల్పనకు కేటాయించింది. ఈ ప్రాంత ఆవశ్యకత, ప్రజల అవసరాలను గుర్తెరిగి నియోజకవర్గానికి దశాదిశ చూపిన సీఎం కేసీఆర్ నేడు నారాయణఖేడ్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్న నేపథ్యంలో 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం. –నారాయణఖేడ్, అక్టోబర్ 29


